క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి : పట్టణ కేంద్రంలో మంగళవారం అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మనోహార్ బాబు, కార్యదర్శిగా అర్జున్, అసోసియేట్ అధ్యక్షులుగా అంబికా, ఉపాధ్యక్షులుగా రాఘవేంద్ర, వనితలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు స్వాతికిరణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

బొమ్మలరామారం: మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో ఉన్న జెడ్పీహై స్కూల్‌లో మంగళవారం పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అండర్ - 14, అండర్ - 17 బాలబాలికలు 220 మంది పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన 64 మందిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి అండర్ - 17 పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు 32 మంది ప్రాతినిథ్యం వహించనున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్ఎస్ రాజు, పీఈడీ ర్యాకల వీరేశం, నల్లగొండ జిల్లా సాఫ్ట్‌బాల్ కార్యదర్శి నాగిరెడ్డి, పీఈడీలు మధు, నర్సింహ, పృథ్వీ, తరుణ్, అజయ్, కోచ్ మౌనిక పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే లక్ష్యం

రాజాపేట : రైతుల అభివృద్ధే లక్ష్యంగా సహకార కేంద్ర బ్యాంక్ పనిచేస్తుందని డీసీసీబీ డైరెక్టర్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సహకార కేంద్ర బ్యాంక్ వంద కోట్ల లాభాల్లో ఉందన్నారు. బ్యాంకు ఆర్‌బీఐ అనుసంధానంగా నడుస్తుందన్నారు. బ్యాంకులో రుణాలు పొందడమే కాకుండా ఎఫ్‌డీలు చేసి బ్యాంకు సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్లు, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గీతా జయంతి

భువనగిరి : పట్టణంలోని శ్రీ వాణి విద్యాలయంలో తిరుమల తిరుపతి దేవాస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం గీతా జయంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులలు, ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యుడు సేవ్లానాయక్, టీటీడీ ధర్మ ప్రచార మండలి ఉపాధ్యక్షులు పోలా శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యాయులు ఉమేష్ శర్మ, భీష్మాచారి, రాజేశ్వరీ, కిషోర్ పాల్గొన్నారు.

మత్స్యగిరి ఆలయంలో ప్రత్యేక పూజలు

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కల్యాణం, హోమాలు, పల్లకి సేవ, విష్ణు సహస్ర నామ పారాయణం, లలితా సహస్ర నామ పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కొండ పైన దీక్షాపరుల మండపం ఏర్పాటు చేయాలి

యాదగిరిగుట్ట: యాదగిరి కొండపైన దీక్షాపరుల మండపాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. యాదగిరీశుడి కొండపై భక్తులకు సౌకర్యాలు కల్పించాలని, పలు నిర్మాణాలు కొండపైనే ఉండాలని కోరుతూ ఈఓ భాస్కర్‌రావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. వినతి ఇచ్చిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, కొల్లూరి రాజయ్య, చెక్క వెంకటేష్, ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, అన్నెమైన వెంకటేశం, కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, గోరేటి రాములు, లింగం పాల్గొన్నారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



రగ్గులు అందజేస్తున్న తహసీల్దార్

భూదాన్‌పోచంపల్లి : దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎస్సీ బాలికల హాస్టల్‌లో విద్యార్థినులకు హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ అబీద్‌అలీ సమకూర్చిన రగ్గులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, దాత మహ్మద్ అబీద్‌అలీ, ఎంఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, వార్డెన్ ఏలే చంద్రకళ పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



భువనగిరిటౌన్ : ర్యాలీని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్



భూదాన్‌పోచంపల్లి : ర్యాలీలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

యాదగిరిగుట్ట: సబ్బండ వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం యాదగిరిగుట్ట మున్సిపల్ కేంద్రంలో అర్బన్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 2కే రన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమాన్ని ప్రజలకు వివరించేందు తొమ్మిది రోజులు ప్రజా పాలన వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆలేరు నియోజకవర్గానికి చెందిన పలువురికి మంజూరైనా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అంతకు ముందు కాసోజు శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవారెడ్డి, మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ గంగాధర్, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

ఆలేరురూరల్ : రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక పాల కేంద్రం నుంచి బస్టాండ్ వరకు నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు. అర్బన్ దినోత్సవంలో భాగంగా స్వయం సహాయక సంఘాలు, వీధి, విక్రయదారులకు రుణాల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, నీలం పద్మ, ఎజాజ్, ఎగ్గిడి శ్రీశైలం, పాము అనీత, సత్యం, శ్రీకాంత్, ఆంజనేయులు, సిద్దులు, లోకేష్ పాల్గొన్నారు.

ప్రజాపాలన– ప్రజా విజయోత్సవ ర్యాలీ

భువనగిరిటౌన్: ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం భువనగిరి పట్టణంలో 2కే రన్ నిర్వహించారు. 2కే రన్‌ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ మున్సిపాలిటీ సిబ్బంది, వసతి గృహాల విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అర్బన్ డే

చౌటుప్పల్ : ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం అర్బన్ డే వేడుకలు నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి జాతీయ రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహా రెడ్డి, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఎండీ. బాబాషరీఫ్, ఆలె నాగరాజు, సుర్వి నర్సింహ గౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బొడిగె బాలకృష్ణ, కాంశెట్టి భాస్కర్, కంచరకుంట్ల రాంరెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, కమిషనర్ వెంకటేశ్వర నాయక్, కౌన్సిలర్ భోగ భానుమతివిష్ణు, ఎంఈఓ ప్రభాకర్, వైద్యాధికా రిణి శ్రీవాణి, ఏఓ శైలజ, సీనియర్ అసిస్టెంట్ ఆది త్య, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఖయ్యూమ్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

భువనగిరిటౌన్ : ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా స్థానిక రావిభద్రతరెడ్డి గార్డెన్‌లో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పి.రామాంజులరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మోత్కూరు : ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన విజయోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, వైద్యులు ఎం.హేమంత్‌కుమార్, అమరావతి, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

మోటకొండూర్: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలొ మంగళవారం పంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విజయ్, ఎస్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సి.లాల్‌బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, ఆసుపత్రి సూపరిండెంట్ ఈశ్వర్, మండల వైద్యాధికారి అశ్వినికుమార్, ఏఎన్ఎం మంజుల తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : వైద్య శిబిరంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్



చౌటుప్పల్ : ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్



రామన్నపేట : పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు



భువనగిరిటౌన్ : పారిశుద్ధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



ఆలేరు గురుకుల పాఠశాల విద్యార్థినులతో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

ఆలేరురూరల్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బీఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, మైనార్టీ రెసిడెన్సీయల్ గురుకుల పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. పాఠశాల వంట గదులను డైనింగ్ హాల్, కూరగాయల నిల్వ గదిని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యతతో మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. మెనూ బోర్డులను అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలన్నారు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు చనిపోతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆంజనేయులుగౌడ్, తుంగ బాలు, రఘురాం, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేషం, అడెపు బాలస్వామి, కుండె సంపత్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, పంతం కృష్ణ, కూళ్ల సిద్దులు, అనసూయ, అంజన్‌కుమార్, ఎండీ ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

గుండాల : మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో ఆలేరు ఏడీఏ డి.పద్మావతి మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువులు, విత్తనాల స్టాక్ రిజిష్టర్‌లను పరిశీలించారు. అనంతరం వస్తాకొండూర్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ధాన్యాన్ని త్వరగా తూకం వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ఆమె వెంట ఎంఎస్ఓ ఎస్.సుజాత, ఏఈఓలు క్రాంతికుమార్, రామ్‌సింగ్, శ్వేత, ప్రసన్న, ఆకాంక్ష తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్



రామన్నపేట: బైక్‌ర్యాలీలో పాల్గొన్న నాగం వర్షిత్‌రెడ్డి, బీజేపీ నాయకులు

రాజాపేట : ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విజయోత్సవాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మంగళవారరం బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేపట్టిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమలో మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు, నాయకులు అశోక్ గౌడ్, బుల్లెట్ మాధురి, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సిద్దేశ్వర్, రమేష్, భగవాన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మార్క శివ, శ్రీధర్, రామచంద్రం పాల్గొన్నారు.

రామన్నపేట : స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన బైక్‌ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, మండల వెంకన్న, తాటిపాముల శివక్రిష్ణ, బండ మధుకర్‌రెడ్డి, జంగిలి సత్యనారాయణ, మిర్యాల రాజ్‌కుమార్, వనం అంజయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు రచ్చ శ్రీనివాస్, పట్టణ, మండల అధ్యక్షుడు నంద గంగేష్, పూజారి కుమారస్వామి, కళ్లెం రాజు, పత్తిరాజు, అయిలి సందీప్, జహంగీర్, సముద్రాల శ్రీనివాస్, పసుపునూరి వీరేశం, సృజన్‌కుమార్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు తుక్కాపురం, కూరెల్ల గ్రామాల్లో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, గజరాజు కాశీనాథ్, అబ్బయ్య, బొట్టు కృష్ణయ్య, సత్యనారాయణ, కుమార స్వామి పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రావుల మల్లేష్, సోమరాజు, శ్రీనివాస్, విజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

కాసోజు శ్రీకాంతా చారికి ఘన నివాళి



మోత్కూరు : పాడిచేడులో శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



బొమ్మలరామారం : కాసోజు శ్రీకాంతా చారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గొంగిడి సునీత

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంత్‌చారి వర్థంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకు ముందు అర్బన్‌కాలనీలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో గ్రంథాలయ చైర్మన్ అవైస్‌చిస్తీ, పి.వెంకటేశ్వర్లు, మజహర్, తాడూరి నర్సింహ, సలావుద్దీన్, శ్రీనివాస్, కృష్ణ, లయిఖ్‌అహ్మద్ ఉన్నారు.

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం శ్రీకాంతాచారి వర్థంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని మల్లాపురం గ్రామంలో మెడికల్ కళాశాల ఏర్పాటుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. సమావేశంలో పట్టణ జనరల్ సెక్రెటరీ నరహరి, యువజన విభాగం అధ్యక్షుడు ముఖ్యర్ల సతీష్ యాదవ్, ఆరె శ్రీధర్‌గౌడ్, అశోక్, అంకం నరసింహ, పేరబోయిన సత్యనారాయణ,యాకూబ్, వాసు, దండబోయిన వీరేశం, వాసం రమేష్, క్రాంతి, నరసింహారెడ్డి, పయ్యావుల శ్రీను, రామస్వామి, నజీర్, యూసుఫ్ తదితరులున్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు కాసోజు శ్రీకాంతా చారి వర్థంతిని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ల శ్రీనివాస్, తుమ్మల వెంకట్ రెడ్డి, పనుమటి మమతా నరేందర్ రెడ్డి, ఎండీ అఫ్రోజ్, లక్ష్మా రెడ్డి, జోగు అంజయ్య, మారగోని శ్రీనివాస్, శీలం స్వామి, బత్తిని రవీందర్, బచ్చు శ్రీనివాస్, మైసోల్ల రమేష్, పబ్బు స్వామి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : పట్టణంలోని హైస్కూల్ చౌరస్తా వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి వర్థంతిని బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నాయకులు నోముల రమేష్, అర్ధప్రతాప్‌రెడ్డి, బుంగపట్ల శ్రీహరి, ఎర్రబెల్లి నాగేశ్వర్, బుంగ నవీన్, సత్తయ్య, అంజయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో ఆధ్వర్యంలో..

మండలంలోని పాడిచేడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతాచారి వర్థంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, నాయకులు సోం మల్లు, గజ్జి మల్లేష్, మల్లం అనిత, సైదులు, వీరస్వామి, పరమేష్, ఇద్దయ్య, శ్రీశైలం, వెంకటేష్, మధు, మంగమ్మ, అరుణ, నరేందర్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతాచారి వర్థంతిని మంగళవారం నిర్వహించారు. శ్రీకాంతాచారి చిత్రపటానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్ గౌడ్, గూదే బాల్ నర్సింహ, కుషంగల సత్యనారాయణ,పోలగాని వెంకటేష్ గౌడ్, కట్టా శ్రీకాంత్ గౌడ్, బోనంకూర మల్లేష్, జూపల్లి భరత్, కుక్కదువ్వ రామకృష్ణ, ఉపేందర్, బండి మహేష్‌గౌడ్, తిప్పారం భానుప్రకాష్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్

భువనగిరిటౌన్: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా పట్టణంలోని జిల్లా కోర్టు భవనాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజ్, కలెక్టర్ హనుమంతరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ ప్రసన్న, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

భూదాన్‌పోచంపల్లి : ముక్తాపూర్‌లో ఈ నెల 6న ఆవిష్కరించనున్న జ్యోతిబాపూలే, అంబేద్కర్‌తో పాటు మాజీ జెడ్పీటీసీ కొంగరి భాస్కర్ విగ్రహాల కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం విగ్రహాల ఏర్పాటు కమిటీ కన్వీనర్ కొండ మడుగు రాజు, చైర్మన్ కొండమడుగు ఎల్లస్వామి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, రామకృష్ణ, దానయ్య పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి

మోత్కూరు : మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పాడిచేడు గ్రామానికి వచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కలిమెల నర్సయ్య, నోముల రమేష్, ప్రతాప్‌రెడ్డి, సత్యనారాయణ ఉన్నారు.

కొండచిలువ నుంచి రక్షించాలని..

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పదో వార్డులో చెరువు వెనుకభాగంలో సంచరిస్తున్న కొండచిలువ నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ ఆ వార్డుకు చెందిన పలువురు యువకులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మహేందర్, శ్రీకాంత్, శివ, నిఖిల్, ధనుంజయ తదితరులు ఉన్నారు.

చర్య తీసుకోవాలని..

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని కూరగాయల మార్కెట్ దుకాణాల నుంచి వచ్చే ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ పలువురు నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో భాస్కర్, ఎండీ.చాన్‌పాష ఉన్నారు.

12,13తేదీల్లో వీధి నాటకోత్సవాలు

రామన్నపేట : సీపీఎం జిల్లా మహాసభల సందర్భంగా ఈ నెల 12, 13 తేదీల్లో లో చౌటుప్పల పట్టణ కేంద్రంలో జిల్లా స్థాయి వీధి నాటకోత్సవాలను నిర్వహించనున్నట్లు పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు తెలిపారు. మంగళవారం రామన్నపేటలో జరిగిన పీఎన్ఎం మండలకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లాఅధ్యక్షుడు గంటిపాక శివకుమార్, లక్ష్మన్, శ్రీకృష్ణ, రాజమల్లు, నరేష్ పాల్గొన్నారు.

రేపు హ్యాండ్లూమ్ వాక్

భూదాన్‌పోచంపల్లి : ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఈ నెల 5న(గురువారం) పట్టణ కేంద్రంలో జిల్లా చేనేత, జౌళిశాఖ ఆధ్వర్యంలో హ్యాండ్లూమ్ వాక్‌ను నిర్వహించనున్నట్లు టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బెల్ట్‌షాప్ నిర్వాహకుల బైండోవర్

చౌటుప్పల్ రూరల్: మండలంలోని పంతంగి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను చౌటుప్పల్ పోలీసులు స్థానిక తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. సీఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పంతంగి గ్రామంలో అక్రమంగా బెల్ట్‌షాపు ద్వారా మద్యం విక్రయిస్తున్న బోయ దానయ్య, కొమ్మగోని సత్తయ్యలను పట్టుకుని మంగళవారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. వీరిని రెండు నెలల క్రితమే బైండోవర్ చేసినా కూడా తిరిగి మద్యం అమ్ముతున్నారని పేర్కొన్నారు.

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



ఆత్మకూరు(ఎం): దివ్యాంగులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీడీఓ రాములు నాయక్

భువనగిరి : పట్టణంలోని భవిత కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, మండల వనరు ల కేంద్రం సిబ్బంది స్వామి, మహేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని మానవ వనరుల కేంద్రం ఆవరణలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన దివ్యాంగులకు ఎంపీడీఓ జె. రాములు నాయక్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొత్త మహదేవ రెడ్డి, సూపరింటెండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాందయాకర్‌రెడ్డి, ఐఈఆర్పీ బాలరాజు, ఉపాధ్యాయులు చిత్తరంజన్, జి. శ్రీను, సీఆర్పీ కె. సత్తయ్య పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం వద్ద మంగళవారం ఎంఈఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ ఇందిర, మంజుల, నాతి మల్లేశం, సత్తిరెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలి

గుండాల : దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని మండల విద్యాధికారి మన్నె అగ్గిరాములు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో మంగళవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బందెల స్వప్నలత, సీఆర్పీ లింగయ్య, సుద్దాల సత్యం, గంగా భవాని, సుచరిత, డాక్టర్ శ్రీనివాస్, జ్యోతి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఆత్మ విశ్వాసంతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎంఈఓ పి. ప్రభాకర్ అన్నారు. మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, ఐఈఆర్పీ సుధామణి, స్పెషల్‌ఎడ్యుకేటర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశోక్‌రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, రిసోర్స్ పర్సన్ ఉపాధ్యాయులు షబానా, ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు బి.హన్మంతు, ఉపాధ్యాయులు విమల, అరుణాదేవి, సౌజన్య, ఎల్‌డీపీ మోహనాచారి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఉమ, యాదగిరి పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెసరు లింగా రెడ్డి, ఆలకుంట్ల శ్రీనివాస్, శారదా, సుజాత, కమల తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి కృషి



చెక్కులు ఇస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్ : పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీమ్‌లను ఏడాదిలోపే అమలు చేసి చూపిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. ప్రతిపక్షాలు ఓర్వలేక ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తూ బురద జల్లుతున్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, పింగల్‌రెడ్డి, పంజాల రామాంజనేయులుగౌడ్, పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సుర్కంటి సత్తిరెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

రామన్నపేట : ఆశా కార్యకర్తలకు రూ. 18వేల కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, మండల కన్వీనర్ గొరిగె సోములు డిమాండ్ చేశారు. మంగళవారం మండలానికి చెందిన ఆశా కార్యకర్తలు మునిపంపుల పీహెచ్‌సీ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మండల వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మేడి అనిత, సుమలత, లవనం జానకి, మామిండ్ల లక్ష్మీ, శృతి, రేణుక, పారిజాత, సరిత, సంతోష పాల్గొన్నారు.